కవిత్వం



# మోహనీలిక

దుర్గాప్రసాద్ అవధానం

# మోహనీలిక

కవిత్వం

**దుర్గాప్రసాద్ అవధానం**

ప్రచురణ :
స్వర్ణ పబ్లికేషన్స్
నల్లగొండ, తెలంగాణ

# మోహనీలిక ఢకవిత్వం

© దుర్గాప్రసాద్ అవధానం

ప్రచురణ : నవంబర్, 2010

కవర్ డిజైన్ : రమణజీవి

డిటిపి, లేఅవుట్ : రాంపల్లి మహాలక్ష్మి

ముద్రణ : చరిష్మా ప్రింటర్స్

పుస్తకాలకు : దుర్గాప్రసాద్ అవధానం
5-12-103/4, శ్రీనివాసకాలనీ, బిటిఎస్, నల్లగొండ, తెలంగాణ
08682-231314, 9492608314

**వెల : రూ. 30/-**

పుస్తకాలకు : విశాలాంధ్ర అన్ని బ్రాంచీలు, నవోదయ, ప్రజాశక్తి, సహచర, దిశ, పాలపిట్ట

తెలంగాణ ఉద్యమంలో
అమరత్వాన్ని
నా అశృవులతో స్పృశిస్తున్నా

# ఈ వారుసలో చదువుకుందాం


| | |
|---|---|
| వక్ర బింబం | 7 |
| బోనులోంచి బోనులోకి | 8 |
| వూరి కథ ఆత్మదుఃఖం | 9 |
| దేవదాసి | 12 |
| హరిత పుట | 14 |
| యేడ్వాలని వుంది | 15 |
| వేల నీలిదేహాలు | 17 |
| గాలివాటం | 18 |
| యేకాత్మ | 20 |
| నీగ్రోకొండ | 22 |
| లక్ష్యం | 24 |
| ప్రార్థన | 27 |
| నిర్జీవ నిమిషం | 28 |
| ఫ్రం మీ టు మీ | 30 |
| గలీజు పోరలు | 32 |
| మోహనీలిక | 34 |
| విద్రోహ విగ్రహం | 36 |
| దూరం దుఃఖం | 37 |
| వివర్ణ స్వప్నం | 38 |
| మట్టినీ మేఘాన్నీ | 39 |
| పరధ్యాన చీకటి | 40 |
| కడుపుతీపి గుండెకోత | 41 |
| పగిలిన మాయిముంతలు | 42 |
| వృత్తంలో ప్రయాణం | 44 |
| వేర్లే కళ్లు | 45 |
| ఆడనీయొద్దు | 46 |

ఒక్క వాన 47
అథఃస్థితి 48
ఖడ్గపరిష్వంగాలు 50
యేకస్వరం 51
గడ్డిపూలు 52
నల్లగా మొదలౌతున్నా 53
మహా విస్తృతం 55
ఆత్మహత్య 56
తరాల్లోకి 58
అద్దంలో పాదముద్ర 59
మనువాదం 60
మృగకాంక్ష 61
అమావాస్య 62
శబ్ద ధ్యానంలోకి 64
కళాదర్శిని 65
గుంపులో గోవిందా 67
కన్నీటి శిశిరం 69
కలల్లో కడతేరి 71
ప్రేమలో యుద్ధంలో 73
కృతజ్ఞతలు

# వక్ర బింబం

1

నేను
నా కాళ్లతో పెరిగి
యింకొకరి అడుగుజాడల్లో నడుస్తున్నాను!

నేను
నా చేతులతో కదులుతూ
యింకొకరి చేతలతో పనిచేస్తున్నాను!

నా కళ్ల వెనుక చూపుల్లో
యెవరిదో నమ్మకముంటుంది
నా చెవుల వెనుక ధ్వనుల్లో
యెవరిదో అర్థం వుంటుంది
నేను శ్వాసించే వూపిరిలో
ప్రాణసడికి బదులు
యెవరి ఆశయాల కలల సహకారమో వుంటుంది

మోత్తానికి మొత్తం
నా మెదడ్నిండా
వొకరిని మరొకరిలా చూపెట్టే
యెన్నో అలోచనల అద్దాలు

యెప్పటికప్పుడూ
నేనెవరి ఆలోచనల అద్దంలో
మారిపోయే వక్రబింబాన్నో

# బోనులోంచి బోనులోకి



ఏదో రహస్యాన్ని మోస్తున్న చెవులు
ఏదో సమస్యని దాస్తున్న కనులు
మతగ్రంథాలు తగలబడ్డట్టు పరిగెత్తే కాళ్లు

రక్తపింఛమై
చాపపై మౌనగోళాన్ని మోస్తూ నేను
బావిలో శవాన్ని చూస్తున్నట్టు అందరూ నా చుట్టూ
దేహానికి శీలం పూస్తుందా?
మైల స్నానాలెందుకు?
జీవ రసాయనాల పిట్యూటరీ పేజీ చిరిగి పోతుంది
'ముట్టువేడుకల్లో'
ఎక్కడున్నాను నేను
ప్రేమ స్పర్శల మధ్యనా? పరువు పందేల మధ్యనా?

నట్టింట్లో ఉప్పెన్నని
మీ కలల్ని పొడిచిపోయే చిలకననీ
ఎవరో అంటున్నారు
భయాల మధ్య కన్నవాళ్లు ముడుచుకుపోయి
శబ్దించని సంకెళ్లేసి
నన్నెవడి బోనులోకో విసిరి
చేతులు దులుపుకుంటున్నారు

బహువచనం: 1995

## వ్యూరి కథ ఆత్మదుఃఖం



పట్నం నీడ పొడసోకుతున్నది
వెలుగు జాగాల చుట్టూ గోడలు పెరిగి
అపార్ట్‌మెంట్ సిమెంట్ అరల్లో చీకటి కమ్ముకుంటున్నది

పిట్టల రెక్కల చప్పుడు
పిల్లల ఆటల యేడుపులతో
పొద్దుపోయిన దినానికిప్పుడు
రణగొణ ధ్వనుల శబ్దఘోషలతో
పొద్దుగూకుతుంది

నిమ్మలంగా నడిచిపోయే
ఆటపాటలకి
మాటముచ్చటలకి
ఉరుకులు పెట్టించే
యంత్రం యెంట పడుతుంది

వరసలు పెట్టి పిలుచుకునేంత
చనువులు దూరం జరిగి!
వొకర్నొకరు పోల్చుకోలేని
నున్నటి మార్బుళ్ల చెక్కుళ్లలో
నునుపు ఛాయల్లో
రూపాలు కోల్పోయిన
అరూపాలు కదులుతున్నాయి

వేలిముద్రకి అక్షరాస్యతకీ మధ్య
రాజకీయ సృష్టిలోని నగరీకరణలో
వారసత్వంగా పుట్టుకొచ్చే
బలహీన నరాల నాడీ రుగ్మతలో
హత్యలు ఆత్మహత్యలు

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=720